[illegible]

అనేక పత్రికలు, పెకలు పదిసే మీలోని తిహాశక్తిని ఉపయోగించండి. ఈ కింది కథ చదివి దానికి ఏ పేరు పెడితే బావుం టుందో ఆలోచించి కింది బాక్సులో రాయండి.

జనవరి 1 : ఓ అద్భుతమైన అమ్మాయిని ఈ రోజు చూసేను! అంతే: నా గుండె ఆగి పోయినట్లన్పించింది! ఏమా అందం? జల పాతాలూ.... వెన్నెలనీడలు, నక్షత్రగుచ్ఛాలు ఆ మేనిలో దాగిన అనుభూతి....

జనవరి 2 : మళ్ళీరోజు ఆ దేవత కన్పించింది. క్షణం నిలబడిపోయేను. వాళ్ళ ఫ్రెండ్స్ మాటలవల్ల పేరు తెల్సింది. కౌముదిట! వాట్ ఏ గుడ్ నేమ్? అండ్ వాట్ ఏ స్ట్రైక్చర్?

జనవరి 3 : రాత్రి కల్లోకి కౌముది వచ్చింది. జారిపోయే నునుపు ఒంటిపైన బంగారు చీరె కట్టుకొని! ఆ నడుంపై తలవాల్చి.... ఆ ఎత్తయిన గుండెలమధ్య నిదురిస్తూ నేను....

జనవరి 4 : హిప్ హిప్ హుర్రే.... నన్నుచూసి కళ్ళెత్తి చిన్న చిర్నవ్వు విసిరింది. అబ్బ.... లైఫ్ లాంగ్‌లో మరువలేని చిర్నవ్వు!

జనవరి 5 : ఆమెని వెంబడించేను! ఇల్లు తెల్సింది. నేనామె వెంటబడ్తున్నట్లు ఆమె కూడా అబ్జర్వ్ చేస్తుందహో! బాగాడబ్బున్న పిల్ల! కానీ ఆ ఒళ్ళే బంగారం! ఓహ్!

జనవరి 6 : కౌముది.... కలలోనా నీవే.... ఇలలోనా నీవే మ్మ్మ్మ్....

జనవరి 7 : కౌముది....కౌముది....ఐలవ్యూ.... నిన్ను విడిచి నే వుండలేను. బ్రతకలేను. నిన్ను చాలా డీప్‌గా లవ్ చేస్తున్నాను.

జనవరి 8 : ఏంకావాలి కౌముది? నా ప్రాణాలా? త్యాగాలా? ఏంచేయను నీ ప్రేమ పొంద డానికి?

జనవరి 9 : ఆమెని అడుగుతా! మంచి మంచి కొటేషన్లతో లవ్ లెటర్ రాసేను.

జనవరి 10 : కౌముది అన్నయ్య నన్ను బాద గొట్టేడు! అదెంత మాటలంది? కోతి, కొంగ... కొండముచ్చు వెధవ అని.... ఛీత్.... ఆదెవరిక్కావాలి? ఛత్.... నీయమ్మ!

జనవరి 11 : ప్రొద్దున బస్టాప్‌లో నిలబడితే చూసేను.... ఓహ్.... ఎంత అందాల సుందరి? పేరూ కనుక్కొన్నాను. పద్మశ్రీట! పద్మశ్రీ.... పద్మశ్రీ.... ఐ లవ్యూ పద్మశ్రీ.... నీవులేందే బ్రతుక లేను పద్మశ్రీ....

— ధరణికోట రమణ్‌కుమార్

కేరాఫ్ డి. షి. కృష్ణ
స్పెషల్ డెప్యూటీ కలెక్టర్ (పి. డబ్ల్యు)
పాల్వంచ, (ఖమ్మంజిల్లా) 507115

స్రవంతి నెం: 26లో ఈశీర్షికలో ప్రచురించిన కథకి రచయిత్రి టి. సుహాసిని పెట్టిన పేరు: అసలు సంగతి

## ఈ వారం ఈ శీర్షికలో కథల ఎన్నికల గెస్ట్ ఎడిటర్ : శ్రీ పాలకోడేటి సత్యనారాయణ రావు



ఇచ్చిన ఒక్క వాక్యం ఆధారంగా కథరాయ టం నిజంగా సర్కస్ ఫీట్‌లాంటిదే: "సమస్యా పూర్యం"లో ఇచ్చే దత్త పది కూడా ఇలాంటిదే అనుకొంటాను. మొత్తానికి "లిటరరీఫీట్" చేయ టానికి సాహసించిన వాళ్ళెందరో ఉండటం సంతోషంగా వుంది.

వచ్చినకథల్లో బాగున్నవి చాలానే ఉన్నాయి కానీ వాటిలో చాల కథలు భర్త- భార్యను మరొ కరి దగ్గరకు పంపేందుకు సిద్ధపడితే ఆవిడ దాన్ని కాదనటం, లేదా ఎక్కువ కట్నం కావా లని పేచీ పెడితే ఆవిడదాన్ని ప్రతిఘటించటం వంటి నేప్స్‌తో ఉన్నాయి. అయితే రెండే ఎంచు కోవాలన్న నియమం ఉంది కాబట్టి రెంటినే ఎంచుకున్నాను.

వాటిలో "అంటువ్యాధి" కథలో కొంత "అబ్సర్డిటీ" ఉన్నా మంచి కొసమెరుపు కథ! చదివిన నాలుగైదుసార్లూ సరదాగా నవ్వుకోగలి గాను. అందుకే దాన్ని, మరో కథ "మొక్కై వంగనిది" నే ఎన్నుకొన్నాను. ఈ శీర్షికలో పాల్గొంటున్న వారందరికీ నా అభినందనలు.

చూశారుగా ఎంత నిస్సంకోచంగా చెప్పారో రచయిత పాలకోడేటి గారు. ఎన్నో నవలలు రాసి, ఎన్నో కథలకి, నవలలకి బహుమతులు తెచ్చుకొని తనకంటూ ఓ స్థానాన్ని ఏర్పరచు కున్న వీరు ఓ మంచి వ్యక్తి, ఉత్తమ రచ యితను.

# మొక్కై వంగనిది....

ఆనందరావు పచ్చి నాస్తికుడు. కేవలం తన ఉద్దేశాలను మాటల్లోనే కాక చేతల్లో చూపించే వ్యక్తి. అందువల్లనే నాస్తికుడైనా ఆ ఊళ్ళో అతనంటే అందరికీ గౌరవం.

ఆ ఊళ్ళో ఈ ఏడే "నాస్తిక సంఘం" స్థాపించాడు. ఇతనంటే ఎంత మందికి గౌరవం ఉన్నా సంప్రదాయవాదులకు కన్నెర్రగా కూడా ఉండేది. ఆనందరావుకి ఒక్కడే కొడుకు. వరంగల్‌లో మెడిసిన్ చదువుతున్నాడు. ఆనంద రావు అభిప్రాయాల్ని ఇంట్లో జానకమ్మ, కొడుకు మురళి పాటిస్తారు.

ఆనందరావు మంచి మాటకారి. చెప్పాలను కున్న విషయాన్ని సూటిగా, సరళంగా పామర జనానికి అర్థమయ్యేలా చెప్పగలడు.

"నాస్తిక సంఘం" ప్రతినెలా సర్వసభ్య సమావేశం జరుపుతుంది. దాదాపుగా 60 మంది సభ్యులు ఏర్పడ్డారు. ప్రతినెలా ఒక విషయం తీసుకొని దానిపై సమగ్ర చర్చలు జరపటం, మూఢ నమ్మకాలను ఖండించడం, ఊరి అభి వృద్ధికి పాటుపడ్డం ఇవీ ఆ సంఘ కార్యక్ర మాలు.

నాస్తిక సంఘం స్థాపనతో ఆ ఊరి యువ తరంలో గొప్ప మార్పు వచ్చింది.

ఆ రోజు సర్వసభ్య సమావేశం మీటింగ్‌లో చర్చించాల్సిన అంశం "వివాహం - సంప్ర దాయాలు."

"తాళి కట్టడం అనే ఆచారం ఎలా మొద లైందో మీకు తెలుసా?" అన్నాడు ఉపోద్ఘాతం లోకి వస్తూ!

ఎవరూ జవాబివ్వలేదు. చాలా విషయాలు ఆనందరావు ప్రశ్నించడం, తిరిగి ఆయనే జవాబు చెప్పడం ఆనవాయితీగా మారింది.

"నాగరికత అభివృద్ధి చెందని రోజుల్లో స్త్రీ లను పురుషులు బానిసలుగా చూసేవారు. బల మున్నవాడిదే రాజ్యం అనే సిద్ధాంతముండేది. స్త్రీల గురించి తరచూ కొట్లాటలు జరుగుతుండేవి ఆ కొట్లాటల్లో గెలుపొందిన పురుషుడు స్త్రీని తన వెంట తీసికెళ్ళేవాడు. పశువు మెడలో పలుపు తాడు వేసి తీసుకుపోయే మాదిరిగా స్త్రీ మెడలో ఒక తువ్వాలు లాంటిది వేసి తన వెంట లాక్కె ళ్ళేవాడు. రానురాను ఆ పద్ధతి "తాళి కట్టడం" అనే ఆచారంగా మారింది" అన్నాడు.

ఈ విషయాలు విన్న తర్వాత చాలా మంది చేదు మందు తిన్నట్లుగా ముఖాలు పెట్టారు.

"అవును! నిజం నిష్ఠూరంగానే ఉంటుంది కదా!" అనుకున్నాడు ఆనందరావు లోలోపల!

చౌదరి అడగనే అడిగాడు.

"తాళి కట్టడం అనవసరమే కదా?" అని.

అవునన్నట్లుగా తలూపాడు ఆనందరావు.

"నీ భార్య తాళి ఎందుకు ధరిస్తోంది? ఇన్ని మాటలు చెప్పిన వాడివి ఆ తాళి తీసివేసి మాట్లాడితే బావుండేది!" అన్నాడు వ్యంగ్యంగా!